# 14. అంతర్జాతీయ వ్యాపారం

1. మనదేశం ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న వస్తువు **పెట్రోలియం.**
2. మన దేశ ఎగుమతులలో ముఖ్యమైనవి **ఉత్పాదిత వస్తువుల సముదాయము** (75.5%)
3. ఆసియాలో ఎక్కువగా ఎగుమతులు జరుగుతున్న ముఖ్య దేశములు **హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్.**
4. **వ్యవసాయ ఉత్పత్తుల** దిగుమతుల పరిమాణం తక్కువ.
5. ఒకదేశం ప్రపంచ దేశాలతో ఎగుమతులు, దిగుమతులు జరపడమే **అంతర్జాతీయ వ్యాపారం.**
6. ఒక దేశ ఎగుమతి, దిగుమతులను **విదేశీ వాణిజ్యం** అంటారు.
7. భారతీయ వస్తువులను దిగుమతి చేసుకొంటున్న దేశాలలో రెండవ స్థానంలో ఉన్న దేశం **జపాన్.**
8. ఆసియాలో భారతీయ వస్తువులను దిగుమతి చేసుకొంటున్న దేశాలలో మొదటి స్థానంలో ఉన్న దేశం **జపాన్.**
9. భారతీయ వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశం **USA (అమెరికా).**
10. విదేశ వ్యాపారంలో **ఎగుమతులు, దిగుమతులు** రెండూ వుంటాయి.
11. మొత్తం దిగుమతుల విలువలో పెట్రోలియం విలువ **24.7** శాతం
12. **OPEC:** Organisation of Petroleum Exporting Countries
    పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సమాఖ్య.










## ప్రశ్నలు – జవాబులు

**1. అంతర్జాతీయ వ్యాపారం అంటే ఏమిటి?**

జ. **అంతర్జాతీయ వ్యాపారం** : ఒకదేశం ప్రపంచ దేశాలతో ఎగుమతులు, దిగుమతులు జరపడమే అంతర్జాతీయ వ్యాపారం.

**2. విదేశీ వాణిజ్య సరళి అంటే ఏమిటి?**

జ. **విదేశీ వాణిజ్య సరళి**

ఎగుమతుల గమ్యాలను, దిగుమతుల ఆరంభాన్ని తెలిపేది విదేశీ వాణిజ్య సరళి.




**3. భారతదేశ ఎగుమతులు ఏవి?**

జ. **భారతదేశ ఎగుమతులు**

1. ఇనుము.
2. ప్రత్తి.
3. పొగాకు.
4. రత్నాలు.
5. ఆభరణాలు.
6. రెడీమేడ్ దుస్తులు.
7. ఔషదాలు.
8. తోళ్ళు.










**4. భారతదేశ దిగుమతులు ఏవి?**

జ. **భారతదేశ దిగుమతులు**

1. పెట్రోలియం.
2. యంత్రాలు.
3. ఎరువులు.
4. కాగితం.
5. ఆహార ఉత్పత్తులు.





ఎగుమతులు - దిగుమతులు

**5. విదేశీ వాణిజ్యం అంటే ఏమిటి? అది ఎందుకు తప్పనిసరి?**

**విదేశీ వాణిజ్యం – తప్పనిసరి**

1. ఒక దేశం ఇతర దేశాలతో చేసే ఎగుమతులు, దిగుమతులను విదేశీ వాణిజ్యంఅంటారు.
2. దీనినే అంతర్జాతీయ వ్యాపారం అని అంటారు.
3. ఏ దేశం అయినా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి కలిగి ఉండదు.
4. సహజ వనరులు లభ్యత వేర్వేరుగా ఉంటుంది.
5. పారిశ్రామిక ఉత్పత్తులు ఒకే విధంగా ఉండవు.
6. మిగులు ఉత్పత్తులను ఎగుమతి చేయాలి.
7. అవసరమగు వస్తువులను దిగుమతి చేసుకోవాలి.
8. కావున ప్రతి దేశానికి విదేశీ వాణిజ్యం తప్పనిసరి.




K.S. BOOKS BY K. SURESH - 9441775926